APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ సోమవారం 24 ఆగస్టు 2026 సంపుటి: 01 సంచిక :89 పేజీలు : 04 వెల: 2-00/-

## అంతరిక్ష రంగంలో కెరీర్‌ను నిర్మించాలకునే వారు భారత్‌కు రావాలి



- నేషనల్ స్పేస్ డే సందర్భంగా స్పేస్ స్టార్టప్ సీఈఓలు ప్రధాని భేటీ
- ప్రాజెక్టుల వివరాలను మోదీకి వివరించిన పలువురు సీఈఓలు
- స్పేస్‌స్టార్టప్ సీఈఓలను ప్రశంసించిన ప్రధాని
- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

ఢిల్లీ : అంతరిక్ష రంగంలో కెరీర్‌ను నిర్మించాలకునే వారు భారత్‌కు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇందుకోసం తమ ప్రభుత్వం విధారనపరమైన మద్దతిస్తుందని తెలిపారు. నేషనల్ స్పేస్ డే సందర్భంగా

## డీలిమిటేషన్ బిల్లు కోసమే లోక్ సభను

# ఇంకా కొనసాగిస్తున్నారా?‘

### ‘డీలిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం అమిత్

- అమిత్ 2/3 మెజారిటీ కోసం ప్రయత్నిస్తున్నారా?‘
- లోక్ సభ ప్రారోగేషన్ ఆలస్యం వెనుక దురుద్దేశాలు ఉన్నాయా?
- కేంద్రంపై జైరాం రమేశ్ ధ్వజం



ఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసినప్పటికీ, లోక్ సభను అధికారికంగా ముగించడంలో (ప్రొరోగేషన్ ) జరుగుతున్న అసాధారణ జాప్యంపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఆదివారం మోదీ సర్కార్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల ద్వారా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లును ఆమోదింపజేసుకోవడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రయత్నిస్తున్నారా? మిగతా..2లో

## ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా

# మారగల సత్తా భారత్ కు ఉంది

- బంగాల్‌లో రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు రాజ్‌నాథ్ శంకుస్థాపన
- జీఆర్ఎస్ ఈకి మూడు, యంత్ర ఇండియాకు రెండు ప్రాజెక్టులు
- కొత్త ప్రాజెక్టులతో ఉద్యోగాలు, ఎంఎస్ ఎంఈలకు అవకాశాలు పెరుగుతాయన్న రాజ్‌నాథ్ సింగ్



ఢిల్లీ : ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా మారగల సత్తా భారత్ కు ఉందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. నౌకా నిర్మాణ రంగంలో ఏర్పడిన అవకాశాలను భారత్ అందిపుచ్చుకోవాలని అన్నారు. బంగాల్ లోని కోల్‌కతా నుంచి గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ ఈ), యంత్ర ఇండియా లిమిటెడ్ విస్తరణకు సంబంధించిన రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు ఆదివారం మిగతా..2లో

## నిజామాబాద్ అభివృద్ధే ధ్యేయం.. అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం



- నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు..
- నిజామాబాద్ అభివృద్ధే ధ్యేయం.. అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం: మహేశ్ కుమార్ గౌడ్

నిజామాబాద్, ఆగస్టు 23: జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే తపనతో ముందుకు సాగుతున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాకు ఇంజినీరింగ్, వ్యవసాయ కళాశాల తీసుకొచ్చామని, ఇప్పటికే తరగతులు ప్రారంభమయ్యాయని తెలిపారు. లింబాద్రి గుట్టపై గెస్ట్‌హౌస్ నిర్మాణం చేపడుతున్నామని, రాష్ట్రంలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు నిజామాబాద్ జిల్లాకే మంజూరు చేశామని చెప్పారు.

## అమెరికా పర్యటన రద్దు.. అండగా నిలిచిన ఖర్గేకు

# సీఎం రేవంత్ కృతజ్ఞతలు

- కేంద్రం అనుమతి నిరాకరించడంతో అమెరికా పర్యటన రద్దు
- లండన్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన సీఎం
- ఈ అంశంలో మద్దతిచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు ప్రత్యేక కృతజ్ఞతలు
- రాజకీయ కారణాలతోనే పర్యటనను అడ్డుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపణ
- హైదరాబాద్ చేరుకున్నాక పూర్తి వివరాలు వెల్లడిస్తానని ప్రకటన



హైదరాబాద్: తన అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం 'రాజకీయ కారణాలతో' అనుమతి నిరాకరించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ క్లిష్ట సమయంలో తనకు బలమైన మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. లండన్‌లో తాను చేపట్టాల్సిన అధికారిక సమావేశాలు, కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, కేంద్ర విదేశాంగ శాఖ తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించినందున, తొలుత అనుకున్న ప్రకారం బోస్టన్‌కు వెళ్లకుండానే తన పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. "గడిచిన మూడు రోజులుగా లండన్‌లో నాకు లభించిన మద్దతుకు మిగతా..2లో

## సమ్మె వద్దు.. సమస్యలు

# పరిష్కరిస్తాం


### ఆటో, క్యాబ్ డ్రైవర్లకు మంత్రి పొన్నం భరోసా

- నేటి అర్ధరాత్రి నుంచి తలపెట్టిన బంద్‌ను విరమించాలని ఆటో డ్రైవర్లకు మంత్రి పొన్నం విజ్ఞప్తి
- ఛార్జీల సవరణపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ
- ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడి
- పాత ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోలు కొంటే ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తామన్న మంత్రి



హైదరాబాద్: ఇవాళ అర్ధరాత్రి నుంచి తలపెట్టిన నిరవధిక బంద్‌ను విరమించుకోవాలని ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ డ్రైవర్లకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సమ్మెల ద్వారా సమస్యలు పరిష్కారం కావని, చర్చలతోనే సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, వారు చర్చలకు సహకరించాలని కోరారు. హుస్నాబాద్‌లో పర్యటించిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

## టర్కీ నుంచి భారీగా ఆయుధాలు.. పాక్ ఏదో పెద్ద స్కెచ్ వేస్తోందా?



అంతర్గతంగా ఉన్న సమస్యల్ని పక్కదారి పట్టించేందుకు భారత్‌పై యుద్ధం చేయాలని భావిస్తుందా.

డ్రోన్ సంబంధిత పరికరాలు, ఇతర సైనిక సామాగ్రి తరలించి ఉండొచ్చని నివేదికలు సూచిస్తున్నాయి.

ఢిల్లీ : పాకిస్తాన్ ఏదో భారీగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతర్గతంగా ఉన్న సమస్యల్ని పక్కదారి పట్టించేందుకు భారత్‌పై యుద్ధం చేయాలని భావిస్తుందా.? అనే అనుమానాలు కలుగుతున్నాయి. పాకిస్తాన్ టర్కీ నుంచి భారీగా ఆయుధాలు దిగుమతి చేసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. పాకిస్తాన్‌లో కీలక వైమానిక స్థావరమైన నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌కు టర్కీ సైనిక విమానాల మిగతా..2లో

## ఆరోగ్యశ్రీపై ఎందుకంత కక్ష.. రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ధ్వజం



ఆరోగ్యశ్రీ బకాయిలు, సిబ్బందికి జీతాలు చెల్లించడంలో వైఫల్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు.

ఆరోగ్యశ్రీపై ఎందుకంత కక్ష అని సీఎం రేవంత్ రెడ్డిపై ధ్వజమెత్తారు.

హైదరాబాద్: ఆరోగ్యశ్రీ సిబ్బంది ఆవేదన వింటే గుండె కలిచి వేస్తోందని హరీశ్‌రావు అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తూ, ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయడం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల నిధులు విడుదల కాకపోవడంతో ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి 18 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని చెప్పారు. నెలల తరబడి జీతాలు లేకుండా సిబ్బంది ఎలా బతకాలి? వారి కుటుంబాల పరిస్థితి ఏమిటి? మిగతా..2లో

## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ.. సర్వదర్శనానికి 8 గంటలే!



- తిరుమలలో సాధారణ రద్దీ
- 22 కంపార్ట్‌మెంట్లలో వేచి చూస్తున్న భక్తులు
- శనివారం శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.67 కోట్లు
- నిన్న స్వామివారిని దర్శించుకున్న 84 వేల మంది భక్తులు

తిరుపతి : తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ గణనీయంగా తగ్గింది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

# ఉత్తరాంధ్రకు వర్ష సూచన

- ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ వెల్లడి
- పలు చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- విజయనగరం, మన్యంతోపాటు పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు
- బంగాళాఖాతంలో అల్పపీడనం



అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. మిగతా..2లో

## ప్రభుత్వ పాఠశాలలపై కూటమిది అబద్ధాల ప్రచారం



- కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు
- యూడైస్ గణాంకాలతో ప్రభుత్వ వాదనలు అబద్ధమని ఆరోపణ
- ప్రభుత్వ పాఠశాలల్లో 5.56 లక్షల మంది విద్యార్థులు తగ్గారని వెల్లడి
- ప్రైవేటుకు మేలు చేసేందుకే ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తున్నారని విమర్శ
- తమ హయాంలో నాడు-నేడు, ట్యాబ్‌లతో విద్యారంగాన్ని మార్చామని వెల్లడి

# నగరపాలక సంస్థలో ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదు

## మున్సిపల్ ఎస్‌ఈకి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలు

అనంతపురం, ఆగస్టు 23 అనంత సూర్య: నగరపాలక సంస్థలో పెండింగ్ ఫైళ్లను



వెంటనే పరిష్కరించి, ఏ ఫైలు కూడా దీర్ఘకాలం పెండింగ్‌లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మున్సిపల్ ఎస్‌ఈని ఆదేశించారు. సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో ఎస్‌ఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇతర అధికారులతో ఎమ్మెల్యే సమావేశమై నగరపాలక సంస్థ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. సిబ్బంది హాజరు, పనితీరు, పెండింగ్ ఫైళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్తిపన్ను, నీటి పన్ను, దుకాణాల లైసెన్స్ ఫీజుల బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి నగరపాలక సంస్థ ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీర్ఘకాలిక బకాయిలను వసూలు చేయడంతో పాటు ప్రజా ఫిర్యాదుల పోర్టల్ ద్వారా అందే అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరం పరిష్కరించేలా అధికారులు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# వేమారెడ్డిపల్లిలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

- **ముఖ్య అతిథిగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.. ఆలయ అభివృద్ధికి రూ.50 వేల సాయం**

ఓడిచెరువు, ఆగస్టు 23 (వేమారెడ్డిపల్లి) అనంత సూర్య: వేమారెడ్డిపల్లిలో శ్రీ



సీతారాముల కళ్యాణోత్సవాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు మాజీ మంత్రి, టీడీపీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు, భక్తులు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న అనంతరం పల్లె రఘునాథ్ రెడ్డి భక్తులతో కలిసి వేడుకలను తిలకించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తరఫున ఆలయ అభివృద్ధి కోసం రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని ఆయన చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కూటమి నేతలు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. టీడీపీ నాయకుడికి పరామర్శ. అంతకుముందు కదిరిలో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ నాయకుడు ఎస్.వి.టి. రాజారెడ్డిని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రేమానాథ్ రెడ్డి, సోమ్లా నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ భవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

- **జిల్లా కేంద్రానికి అర్జీదారులు రావాల్సిన అవసరం లేదు..**
- **ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదుల నమోదు**

పుట్టపర్తి, ఆగస్టు 23 అనంత సూర్య: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్ (ఎస్.ఆర్. శంకరన్ హాల్)లో సోమవారం (ఆగస్టు 24) జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లోనూ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను ముందుగా సంబంధిత మండల, డివిజన్, మున్సిపల్ అధికారులకు సమర్పించాలని సూచించారు. అక్కడ పరిష్కారం కాని సమస్యలతో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్‌కు రావచ్చన్నారు .అర్జీదారులు రెవెన్యూ భవన్‌కు రావాల్సిన అవసరం లేకుండా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. తమ అర్జీ పరిష్కారం ఏ దశలో ఉందో ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చని, సమాచారం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేయవచ్చన్నారు. రెవెన్యూ భవన్‌లో నిర్వహించే జిల్లా స్థాయి పీజీఆర్ఎస్‌కు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఓటర్ల నమోదు, క్లెయిమ్స్ పరిష్కారం వేగవంతం చేయాలి

- **జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

పుట్టపర్తి, ఆగస్టు 23 అనంత సూర్య: ఓటర్ల నమోదు, సవరణలు, క్లెయిమ్స్ పరిష్కార ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పారదర్శకంగా పూర్తి చేయాలని



జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం జాయింట్ కలెక్టర్ బంగ్లా నుంచి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక క్యాంపెయిన్ డే, ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ, క్లెయిమ్స్, హియరింగ్ ప్రక్రియల పురోగతిని సమీక్షించారు. హియరింగ్ నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు నిర్దేశిత తేదీన తప్పనిసరిగా హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 24న ఆంధ్రప్రదేశ్‌లో ఉపరాష్ట్రపతి పర్యటన



**ఏలూరు జిల్లా ముసునూరులో పర్యటించనున్న ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్**

విజయవాడ (పి ఐ బి)ఆగస్టు 23 అనంత సూర్య: భారత ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ ఆగస్టు 23న ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ఏలూరు జిల్లాలోని ముసునూరును సందర్శించనున్నారు. ముసునూరులోని గౌర్మెట్ పాప్‌కార్న్‌కా ఫ్యాక్టరీలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో భారతదేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ అధిక విస్తరణ పాప్‌కార్న్ మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాన్ని ఆయన ప్రారంభించనున్నారు. అనంతరం వ్యవసాయ రంగంలో విశేష కృషి చేస్తున్న రైతులను ఉపరాష్ట్రపతి సత్కరించనున్నారు. అలాగే వ్యవసాయ రంగ భాగస్వాములు, రైతులు, సంబంధిత ప్రతినిధులు, ఇతర పాల్గొనేవారిని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. రైతులకు అధిక దిగుబడులు, నాణ్యమైన విత్తనాల అందుబాటు, వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికత వినియోగం వంటి అంశాలకు ఈ కార్యక్రమం ప్రాధాన్యతనివ్వనుంది.

# దోపిడీ చేశావ్ కాబట్టే.. ప్రజలు రాజకీయ సమాధి కట్టారు ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, ఆగస్టు 23 అనంత సూర్య : రాప్తాడులో దోపిడీ చేశావ్ కాబట్టే.. రాప్తాడులో ప్రజలు రాజకీయ సమాధి కట్టారు ప్రకాష్‌రెడ్డి అని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బండి పరశురాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలు పడని పొరపాటును ప్రభుత్వంపై మోపడం సిగ్గుచేట అని, అనంత కరువు నేలపై కియా లాంటి పరిశ్రమలతో అభివృద్ధి వర్షం కురిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు. అనంతపురం జిల్లాలో పేరూరు ప్రాజెక్ట్ పనులతో రైతాంగాన్ని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందంజ ఉందన్నారు. దేశ చరిత్ర లో జరగని రోడ్ల అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌లో జరుగున్నాయని, అదే చంద్రబాబు చరిస్మా అన్నారు. రైతు భరోసా కోసం ప్రతి రైతుకు 20 వేల రూపాయలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం హంద్రీనీవా



కాలువ లైనింగ్‌తో రాయలసీమ అంతటా సాగునీరు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. పేరూరు ప్రాజెక్ట్ పనులు పూర్తి అయితే పరిటాల సునీతమ్మకు క్రెడిట్ వస్తుందనే కుట్రతో 805 కోట్ల రూపాయలు బడ్జెట్‌ను ప్రకాష్‌రెడ్డి రద్దు చేశావు కదా అన్నారు. రైతుల ద్రోహివి కాబట్టే నిన్ను ఓడించారన్నారు. 4 రోజుల అసెంబ్లీ సమావేశంలో అనంతపురం జిల్లా అభివృద్ధి కోసం టీడీపీ ఎమ్మెల్యేలు ఎన్నో బడ్జెట్ పనులు కోసం ప్రసావన తెచ్చినప్పటికీ తప్పుడు ఆరోపణలు చేయడం ప్రకాష్ రెడ్డికి సిగ్గుచేటన్నారు. వర్షాలు లేని సమయాల్లో కూడా రైతులు ఆనందంగా ఉన్నారంటే కూటమి ప్రభుత్వం ఇచ్చే భరోసా అనేది గుర్తు పెట్టుకోవాలన్నారు. నీ రాజకీయ ఉనికి కోసం ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని ప్రకాష్ రెడ్డికి హితవు పలికారు.

# ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులుగా మీనూగ సుశ్రుత్, సమీర్

అనంతపురం, ఆగస్టు 23 అనంత సూర్య : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అనంతపురం నగర నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన నగర సమితి సమావేశంలో నగర అధ్యక్షుడిగా మీనూగా శుశ్రుత్, నగర కార్యదర్శిగా సమీర్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి రమణ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించాలని కోరారు. అనేక విద్యాసంస్థల్లో తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్,



ల్యాబొరేటరీలు, గ్రంథాలయాలు తదితర సమస్యలు ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు అమలు అయ్యేలా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులపై అధిక ఫీజుల భారం మోపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అవసరమైతే ఉద్యమాలు చేపడతామని నూతన నగర అధ్యక్ష, కార్యదర్శులు మీనుగా శుశ్రుత్ మరియు సమీర్ తెలిపారు. విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి, విద్యార్థుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడేందుకు నగరంలోని అన్ని విద్యాసంస్థల్లో ఏఐఎస్ఎఫ్ ను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థుల హక్కుల సాధన కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు నరసింహ యాదవ్, వెంకట్ నాయక్, వంశీ, మంజునాథ్, ఉమామహేష్, నగర నాయకులు, నూతన కమిటీ సభ్యులు, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరువు తీవ్రత ప్రభుత్వానికి పట్టదా?

- **రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి: ఆవుటాల రమణారెడ్డి**

పుట్టపర్తి, ఆగస్టు 23 అనంత సూర్య: జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొంటున్నా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని మాజీ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుటాల రమణారెడ్డి విమర్శించారు. జిల్లాకు ఐదుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ రైతాంగ సమస్యలపై తగిన స్థాయిలో స్పందన కనిపించడం లేదన్నారు. ఆగస్టు నెల ముగుస్తున్నా జిల్లాలో సాగు విస్తీర్ణం సుమారు 45 శాతానికే పరిమితమైందని, వర్షపాతం లోటు దాదాపు 60 శాతం నమోదైందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో తాగునీరు, సాగునీరు, వ్యవసాయ, ఉద్యాన పంటలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా తగిన ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇటీవల ఎల్‌నినో ప్రభావంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో రైతులు, రైతు సంఘాలు, వ్యవసాయ నిపుణులు, మేధావులు, ఉద్యాన రైతులు, ప్రతిపక్ష ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించి ఉంటే క్షేత్రస్థాయి సమస్యలు, ప్రత్యామ్నాయ పంటలపై మరిన్ని సూచనలు లభించేవని అన్నారు. అధికారులు మాత్రమే సమావేశాలు నిర్వహించడం వల్ల ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉద్యాన పంటలతో పాటు పశువులకు తాగునీరు అందించడంపైనా ఆందోళనకర పరిస్థితులు కనిపిస్తున్నాయని రమణారెడ్డి తెలిపారు. ప్రభుత్వం తక్షణమే అన్ని వర్గాలను కలుపుకుని రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, నీటి వనరులు, పంట నష్టంపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని రైతాంగాన్ని, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రమాద బాధితులకు అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

- **క్షతగాత్రులను స్వయంగా ఆసుపత్రికి తరలించి.. బంధువులు వచ్చే వరకు సహాయం**

పుట్టపర్తి, ఆగస్టు 23 అనంత సూర్య: పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. వివాహ, గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని పుట్టపర్తిలోని తన నివాసానికి తిరిగి వెళ్తున్న సమయంలో స్విమ్మింగ్ పూల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని ఆయన గమనించారు. వెంటనే తన కాన్వాయ్‌ను నిలిపి ప్రమాదంలో గాయపడిన ఇద్దరి



వద్దకు వెళ్లి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం తన కాన్వాయ్‌లోని రెండు వాహనాల్లో క్షతగాత్రులను శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. బాధితుల బంధువులు ఆసుపత్రికి చేరుకునే వరకు అక్కడే ఉండి అవసరమైన సహాయ సహకారాలు అందించారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని చాటిన దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని స్థానికులు, ప్రజలు అభినందించారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# గ్రామీణ యువతకు పుట్టగొడుగుల పెంపకంపై ఉచిత శిక్షణ

పుట్టపర్తి, ఆగస్టు 6 అనంత సూర్య: శ్రీ సత్యసాయి జిల్లా గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో పుట్టపర్తి మండలం బ్రాహ్మణపల్లిలోని కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకంపై 11 రోజుల ఉచిత శిక్షణ నిర్వహించనున్నట్లు సంస్థ డైరెక్టర్ ఎన్. శాంతి ప్రియ తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే ఈ శిక్షణకు 18 నుంచి 50 ఏళ్ల లోపు గ్రామీణ ప్రాంత యువత అర్హులు. శిక్షణ కాలంలో ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, నాలుగు ఫోటోలు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, విద్యార్హత సర్టిఫికెట్ జిరాక్స్‌లతో బ్రాహ్మణపల్లిలోని కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు: 8977718982, 9391486269, 08555-286427 నంబర్లను సంప్రదించాలని డైరెక్టర్ కోరారు.




# ధర్మాసుపత్రిలో అపరిశుభ్రత

* మందుబాబులకు నిలయంగా మారిన ఆసుపత్రి ప్రాంగణం
* ఎక్కడ పడితే అక్కడ బీరు బాటిళ్లు దర్శనం
* పట్టించుకునే నాథుడేడీ ?

**అనంతపురం, ఆగస్టు 23 అనంత సూర్య :**

వైద్యం కోసం వచ్చే పేద రోగులకు దిక్కైన ధర్మాసుపత్రి ప్రస్తుతం అపరిశుభ్రతకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. నిరుపేదలకు సేవలు అందించాల్సిన ఆసుపత్రి ప్రాంగణం క్రమంగా మందుబాబులకు అడ్డాగా మారుతుండటంతో రోగులు, వారి బంధువులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

### తాగుబోతుల అడ్డాగా ఆసుపత్రి :

రాత్రి వేళల్లో సెక్యూరిటీ పర్యవేక్షణ లోపించడంతో మందుబాబులు ఆసుపత్రి ప్రాంగణంలోకి స్వేచ్ఛగా ప్రవేశిస్తున్నారు. ఆసుపత్రి ఆవరణలో, ఖాళీ స్థలాల్లో, చివరికి వార్డుల వెనుక వైపు బహిరంగంగానే మద్యం సేవిస్తున్నారు. ఉదయమయ్యేసరికి ఆసుపత్రి మూలల్లో, ఆవరణలో ఎక్కడ పడితే అక్కడ ఖాళీ బీరు బాటిళ్లు, మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా ఆసుపత్రిలో పని చేసే మహిళా సిబ్బంది, రోగుల సహాయకులుగా వచ్చే మహిళలు రాత్రి సమయంలో ఆవరణలోకి రావాలంటేనే భయాందోళన చెందుతున్నారు.

### పట్టించుకోని యంత్రాంగం:

ఆసుపత్రి పరిసరాలు ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారం వేయడంతో దుర్గంధభరితంగా మారుతున్నా.. పారిశుధ్య సిబ్బంది కానీ, సంబంధిత అధికారులు కానీ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సెక్యూరిటీ సిబ్బంది కంటి ముందే ఇదంతా జరుగుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

### వెంటనే చర్యలు తీసుకోవాలి :

ఆసుపత్రిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, రాత్రి వేళల్లో పోలీసు గస్తీ పెంచాలని రోగుల బంధువులు విజ్ఞప్తి చేస్తున్నారు. తక్షణమే ఆసుపత్రి ప్రాంగణాన్ని శుభ్రం చేయించి, మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, రోగుల బంధువులు డిమాండ్ చేస్తున్నారు.
















## చేయిలేని వారికి చేయూత !



ఉచితంగా కృత్రిమ అవయవాలు ముందడుగు వేసిన రోటరీ రెడ్ క్రాస్

రిజిస్ట్రేషన్ కొరకు హెల్ప్ లైన్
8866306969

**అనంతపురం, ఆగస్టు 23 అనంత సూర్య :**

చేతులు లేని వారికి చేయూతనందించేందుకు రెడ్ క్రాస్ రోటరీ వారు సంయుక్తంగా చేయూతతో కృత్రిమ అవయవాలను ఉచిత ప్రధానం చేస్తున్నారు. చేయి పోగొట్టుకున్న దివ్యాంగులు సాధారణంగా తమ చేయితో పాటు వారి జీవనాధారాన్ని కూడా పోగొట్టుకోవడం శోచనీయమని, పేద కుటుంబాలు, సొంతంగా కృత్రిమ చేయి కొనలేరు. వారికి ఒక్క పైసా ఖర్చు లేకుండా మనం వారి జీవనాధారాన్ని తిరిగి కల్పించగలమనే భరోసాను కల్పిస్తున్నారు. చేతులు పోగొట్టుకున్న వారు కృత్రిమ చేతులతో పనులు చేసుకొనుటకు వీలుగా ఎల్ఎన్ 4 కృత్రిమ చేతులు రోటరీ, రెడ్ క్రాస్ వారి ప్రాజెక్ట్ చేయూత ద్వారా ఉచితంగా అందచేయబడుతున్నాయి. ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, చేయి పోగొట్టుకుని, మోచేయి కింద కనీసం 4 అంగుళాల మిగులు చేయి ఉన్నవారు అర్హులన్నారు. ముందస్తు రిజిస్ట్రేషన్ కొరకు హెల్ప్ లైన్‌కు కాల్ చేయాలని హెల్ప్ లైన్ నెంబర్ **8866 306 969** కాల్ చేసి.. చేయి లేని దివ్యాంగులకు మీరూ చేయూతనివ్వండని పిలుపునిస్తున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2026కు దరఖాస్తులు



అనంతపురం, ఆగస్టు 23 అనంత సూర్య : ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2026కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర రమేష్ తెలిపారు. ఆదివారం నగరంలోని కమలానగర్‌లోని ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర రమేష్ మాట్లాడుతూ.. కేంద్ర క్రీడా, యువజన మంత్రిత్వ శాఖకు అనుబంధ శాఖ అయిన సర్వేపల్లి రాధాకృష్ణ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2026 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్యారంగంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలలో ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న గురువులను గుర్తించి గౌరవించాలని ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లుగా జిల్లాలోని ఉత్తమ గురువులను సత్కరించడం జరిగిందని, గురువుల యొక్క సేవలను గౌరవించాలని ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఉపాధ్యాయ వార్డు కోసం ప్రకటన విడుదల చేశామన్నారు. ఉపాధ్యాయ సంస్థలో పని చేస్తున్న కరస్పాండెంట్లు ప్రిన్సిపల్స్, విద్యార్థులు తమ వద్ద ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తున్న ఉపాధ్యాయులు గుర్తించి తమకు తెలియజేయాలన్నారు. సెప్టెంబర్ 4వ తేదీన జరగబోయే కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరిస్తామని, మరిన్ని వివరాల కోసం అనంతపురం నగరంలోని ఆరఎఫ్ రోడ్‌లో ఉన్న ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయంలో సంప్రదించగలరని (9059055965, 8309486255) తెలిపారు.,

# డోర్ టూ డోర్‌లో టాప్ ప్లేస్‌లో అనంతపురం అర్బన్



అనంతపురం, ఆగస్టు 23 అనంత సూర్య : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో అనంతపురం అర్బన్ టాప్ ప్లేస్‌లో నిలవడంపై జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఉమ్మడి అనంతపురం టిడిపి జోనల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, ఏడీసీసీ చైర్మెన్ ముంటిమడుగు కేశవరెడ్డితో కలిసి పలు అంశాల గురించి చర్చించారు. ఇందులో అనంతపురం నియోజకవర్గం గురించి కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రెండేళ్ల పాలనను ఇంటింటికి కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గం పార్లమెంట్ పరిధిలో మొదటి స్థానంలో నిలిచింది. ఇప్పటికే 83శాతం పూర్తి చేయడంపై ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రత్యేకంగా అభినందించారు. మంచి టీం వర్క్‌తో పని చేస్తున్నారన్నారు. రానున్న వారం రోజుల్లో వందశాతం పూర్తి చేయాలని సూచించారు. కార్యకర్త నుంచి క్లస్టర్ ఇన్ ఛార్జి వరకు ప్రతి ఒక్కరూ కష్టపడం వలనే ఇది సాధ్యమైందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవిని నాయకులు ఘనంగా సత్కరించారు. బీసీ మహిళ చట్టసభలకు వెళ్లేలా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## హనుమాన్ మాల ధరించిన కిరణ్ యాదవ్



కడప జిల్లా ఆగస్టు 23: పులివెందుల, పార్లపల్లి రోడ్డులోని కోతి సమాధి వద్ద ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో హనుమాన్ మాలధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ యాదవ్ హనుమాన్ మాలను ధరించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ మాలధారణకు శ్రావణమాసం ఎంతో విశిష్టమైనదని, ఈ మాసంలో నియమనిష్ఠలతో హనుమాన్ మాలను ధరించడం వల్ల ఆంజనేయస్వామి అనుగ్రహం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారని కిరణ్ యాదవ్ తెలిపారు. భక్తులు శ్రద్ధాభక్తులతో స్వామివారిని ఆరాధిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. మాలధారణ అనంతరం ఆంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడాయి.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405